## 8. కార్యక్రమ నిర్వహణలో అధికారుల పాత్ర.

### అదనపు పథక సంచాలకులు (ఎ.పి.సి ) విధులు :

- అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటరు జిల్లాలోని మోడల్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులతో ప్రతినెల సమీక్షా సమావేశాలు నిర్వహించాలి. క్లస్టరు పాఠశాలలు ఎక్కువ సంఖ్యలో ఉన్నట్లయితే డివిజన్ వారిగా సమీక్ష జరపాలి.
- ప్రతి నెలా కనీసం ఐదు మోడల్ క్లస్టర్ పాఠశాలలను సందర్శించాలి.
- మండల విద్యాశాఖాధికారుల సమీక్షా సమావేశంలో **NPEGEL** కార్యక్రమం గురించి చర్చించాలి.
- **NPEGEL** కార్యక్రమాలు క్లస్టర్ స్థాయిలో విజయవంతంగా అమలు చేయడానికి బాలికల అభివృద్ధి అధికారికి (జి.సి.డి.ఓ) తగు సలహాలు, సూచనలు అందించి ఆమె పనితీరును పర్యవేక్షించాలి.
- అదనపు తరగతి గది నిర్మాణానికి సంబంధించిన విషయాలలో ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్లతో సమీక్షను నిర్వహించి, సంబంధిత పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి.

### జిల్లా బాలికల అభివృద్ధి అధికారుల విధులు (జి.సి.డి.ఓ) :

- జిల్లా బాలికాభివృద్ధి అధికారి జాతీయ బాలికల ఎలిమెంటరీ స్థాయి విద్యా కార్యక్రమాన్ని అమలు చేయుటకు కావలసిన ప్రణాళికలను ప్రతి సంవత్సరము సిద్ధం చేయాలి.
- ఈ ప్రణాళికలను తయారు చేయునప్పుడు ఈ కార్యక్రమం అమలు పరుస్తున్న క్లస్టర్ పాఠశాలల నుండి మరియు మండలాల నుండి గణాంక వివరములను సేకరించి, విశ్లేషించాలి.
- మండలాల వారీగా అవసరాలను గుర్తించి, బడ్జెట్‌ను తయారుచేయాలి.

*"కూలికెళ్తే ఒక పూట గడుస్తుంది - చదువుకుంటే ఒక జీవితం గడుస్తుంది"*

- ఈ విధంగా తయారు చేసి కేంద్రప్రభుత్వం ఆమోదించిన బడ్జెట్ ప్రకారం, కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలి.
- ప్రతినెలా మోడల్ క్లస్టర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించాలి .
- నెలకి 20 రోజులు క్షేత్రపర్యటనచేసి ఇ.సి.ఇ సెంటర్లను మరియు మోడల్ క్లస్టర్ పాఠశాలను సందర్శించి, తగిన సూచనలివ్వాలి.
- క్లస్టర్ ద్వారా వివరాలను సేకరించి క్రోడీకరించి **NPEGEL** యొక్క జిల్లా ప్రగతి ప్రతీ నెల 10వ తారీఖు లోపున రాష్ట్ర కార్యాలయానికి పంపాలి.
- ప్రతి మూడు నెలలకు జిల్లాలోని క్లస్టర్ కో-ఆర్డినేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించాలి.

**ఈ విధులతో పాటు ఈ క్రింది శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలి.**

- ఎమ్.ఇ.ఓలకు., డి.ఆర్.జి సభ్యులు మరియు ఎమ్.ఆర్.జి సభ్యులకు ఎలిమెంటరీ స్థాయి బాలికల జాతీయ విద్యా కార్యక్రమముపై శిక్షణ నిర్వహించడం.
- క్లస్టర్ కో-ఆర్డినేటర్లకు బడిబయట పిల్లలను బడిలో చేర్పించడానికి చేపట్టవలసిన వ్యూహాలపై శిక్షణనివ్వడం.
- క్లస్టర్ కోఆర్డినేటర్లకు వృత్తి విద్యాకోర్సుల వాలంటీర్లకు వృత్తి విద్యాపరమైన అంశాలపై జనశిక్షణ సంస్థాన్ / మహిళా ప్రాంగణం ద్వారా శిక్షణ ఇప్పించడం.
- ఇ.సి.ఇ కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం.
- మహిళా ఉపాధ్యాయులకు జెండర్ సమస్యలపై శిక్షణ నిర్వహించడం.
- సర్పంచ్‌లకు ఈ కార్యక్రమాలపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం .
- సంవత్సరంలో రెండుసార్లు ఇతర శాఖలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం.
- చేపట్టే కార్యక్రమ వివరాలను రాష్ట్రకార్యాలయానికి తెలియజేస్తూ, కార్యక్రమం పూర్తి అయిన తర్వాత సంబంధిత ఫోటోలు, నివేదికలు రాష్ట్ర ప్రాజెక్టు కార్యాలయానికి పంపించడం.

*"చదువు అనేక సమస్యల పరిష్కారానికి సమాధానం వంటిది"*

## మండల విద్యాశాఖాధికారుల విధులు( యం.ఇ.ఓ) :

- మండల విద్యాశాఖాధికారి తన మండల పరిధిలోని మోడల్ క్లస్టర్ పాఠశాలలన్నింటిని నెలలో ఒక్కసారైనా సందర్శించాలి. క్లస్టర్ పాఠశాలలో ఉన్న గ్రంథాలయ పుస్తకాలు, ఆట వస్తువులు మరియు వృత్తిపరమైన వస్తువులు క్లస్టర్ పరిధిలోని అన్ని పాఠశాలలు సక్రమంగా వినియోగించుకొనేలా చూడాలి.
- అన్ని మోడల్ క్లస్టర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నెలకు ఒకసారి సమావేశం నిర్వహించి, NPEGEL కార్యక్రమ ప్రగతిని సమీక్షించాలి.
- ఈ కార్యక్రమం క్రింద విడుదలైన నిధులు క్లస్టరు ప్రధానోపాధ్యాయులు సరిగా వినియోగించేలా చూడాలి.
- క్లస్టర్ కోఆర్డినేటరు పనితీరును సమీక్షించాలి.
- NPEGEL కార్యక్రమాల అమలు తీరు ఆధారంగా మోడల్ క్లస్టర్ పాఠశాలలకు గ్రేడింగ్ ఇచ్చి, ఉత్తమ పాఠశాలకు మిగిలిన MCS పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సందర్శనకు తీసుకెళ్ళాలి. ఈ కార్యక్రమం అమలు ఆధారంగా ప్రతి మండలంలో ఉత్తమ పాఠశాల ఎంపిక గురించి అన్ని పాఠశాలల వారికి తెలియజేయాలి.
- క్లస్టర్ పరిధిలో జరిగే ఎగ్జిక్యూటివ్‌బాడీ, జనరల్‌బాడీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి.
- జిల్లా ప్రాజెక్టు కార్యాలయానికి ప్రతినెల NPEGEL కి సంబంధించిన వివరాలను అందచేయాలి.

## క్లస్టర్ కో-ఆర్డినేటర్ పాత్ర

క్లస్టర్ కోఆర్డినేటర్ ఈ క్రింది పనులను సమర్థవంతంగా నిర్వహించవలసి ఉంటుంది.

- ఆవాస ప్రాంతాలలో కులపెద్దలు, గ్రామ పెద్దలు, స్వయం సహాయక బృందాల సభ్యులతో మరియు బడి బయట బాలికల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించడం.
- బడి బయట బాలికల మరియు సరిగ్గా బడికి రాని బాలికలను గుర్తించి సమస్యలను విశ్లేషించి నివేదికలు తయారుచేయడం.
- బడి బయట బాలికల కొరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయడం.

- వెనుకబడిన కుటుంబాల సాంఘిక, ఆర్థిక సమస్యలను గుర్తించి, వివిధ శాఖల సహకారంతో సహాయం అందించడం.
- నమోదు అయిన బాలికలు సక్రమంగా బడికి హాజరయ్యేలా కృషిచేయడం.
- కొత్తగా బడిలో చేరిన బడిబయటి బాలికలను ఉపాధ్యాయులు మరియు సమ వయస్కులు దత్తత తీసుకునేలాచేయడం.
- విద్యా విషయకంగా వెనుకబడిన పిల్లలను గుర్తించి వారికి అదనపు శిక్షణా తరగతులను పార్ట్ టైమ్ విద్యా వాలంటీరుల ద్వారా నిర్వహింపజేయడం.
- క్రొత్తగా నమోదు చేయబడిన 'B' గ్రూపులో ఉన్న బాలికల ప్రగతిని ప్రతివారం సమీక్షించి ప్రగతి పత్రాలను తయారుచేయడం.
- బాలికల ప్రగతిని ప్రతినెలా తల్లిదండ్రులకు తెలియజేయడం.
- తరచుగా తల్లిదండ్రులతో మరియు గ్రామస్థులతో బాలికల విద్య యొక్క ఆవశ్యకతను చర్చించడం.
- గ్రామస్థులతో, మహిళా సంఘాలతో సాంఘిక సమస్యలు అంటే బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు మొదలైన విషయాలపై చర్చించి విశ్లేషించడం మరియు అటువంటివి గ్రామంలో జరుగకుండా చూడటం.
- వైద్యశాఖాధికారులతో సంప్రదించి బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, సమస్యలున్న బాలికలపై ప్రత్యేక శ్రద్ధ చూపడం.
- పాఠశాలలో తరచుగా బాలికలతో సమావేశాలు నిర్వహించడం, టీములు ఏర్పరచడం సమస్యలపై విశ్లేషించడం, వారికి నైతికంగా ప్రోత్సాహాన్ని అందించడం.
- పిల్లల యొక్క మనోభావాలను గుర్తించి తల్లిదండ్రులకు తెలియజేయడం.
- స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించడంపై పిల్లలకు మరియు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం.